నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# నిర్మల్

సోమవారం 18 డిసెంబర్ 2023 | MONDAY, DECEMBER 18, 2023 | NIRMAL | పేజీలు : 8 PAGES



‘నమస్తే’తో మాట్లాడుతున్న ఉద్యానవన శాఖ రాష్ట్ర మాజీ కమిషనర్ వెంకట్‌రాంరెడ్డి

**‘‘కేసీఆర్ ప్రభుత్వం** ఆయిల్ పామ్ తోటల సాగుకు అత్యంత ప్రాధాన్యత ఇచ్చింది. యేటా 4 లక్షల ఎకరాల్లో సాగయ్యేలా ప్రణాళికలు రూపొందించగా.. 2022-23 సంవత్సరంలో 25 శాతం లక్ష్యాన్ని సాధించింది. ప్రధానంగా భూములు అనుకూలంగా ఉండడం, నిరంతర కరెంటు, నాలుగేండ్లపాటు ఎకరాకు రూ.50 వేల సబ్సిడీ ఇవ్వడం, 30 ఏండ్ల వరకు ఆదాయం వస్తుండడంతో సాగు విస్తీర్ణం గణనీయంగా పెరిగింది. కొత్త ప్రభుత్వం కూడా సాగును ఉద్యమంలా చేపట్టాలి. ఒక స్పెషల్ ఆఫీసర్‌ను నియమించి.. వచ్చే నాలుగేళ్లపాటు సాగును పర్యవేక్షించేలా చేస్తే ఈ ప్రాంత రైతులకు మేలు జరిగి తెలంగాణ ఒక సుసంపన్న రాష్ట్రంగా అవతరిస్తుంది.’’ అని ఉద్యానవన శాఖ రాష్ట్ర మాజీ కమిషనర్ వెంకట్‌రాంరెడ్డి పేర్కొన్నారు. ఆదివారం నిర్మల్ జిల్లా సారంగాపూర్ మండలంలోని బీరవెల్లిలో గల ఆయిల్‌పామ్ నర్సరీని ఆయన పరిశీలించారు. అనంతరం ఆయిల్‌పామ్ సాగుతో రైతులకు కలిగే దీర్ఘకాలిక ప్రయోజనాలపై ‘నమస్తే’కు వివరించారు.

**- నిర్మల్, డిసెంబర్ 17(నమస్తే తెలంగాణ)**

# ఆయిల్ పామ్ సాగును ఉద్యమంలా చేపట్టాలి..

## కేసీఆర్ ప్రభుత్వం రైతులకు అన్ని విధాలా అండగా నిలిచింది..

- ఈ దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం అన్నదాతలను ప్రోత్సహించాలి
- నూనెగింజల సాగుతోనే దీర్ఘకాలిక ప్రయోజనం
- 4 ఏళ్ల నుంచి 30 ఏళ్ల వరకు నిరంతర ఆదాయం
- ఉద్యానవన శాఖ రాష్ట్ర మాజీ కమిషనర్ వెంకట్‌రాంరెడ్డి

.. మధ్యపేజీలో



పెంచికల్‌పేట్ : ప్రాణహిత వద్ద వలస పక్షులు

# ప్రకృతి సోయగం

## ఉత్తర భారతదేశంలోనే పెంచికల్‌పేట్ రేంజ్ అద్భుతమైన ప్రదేశం

- అందమైన అడవి పుష్పాలు, మనోహరమైన దృశ్యాలకు ఆలవాలం
- ప్రకృతి ప్రేమికులను ఆకట్టుకుంటున్న జలపాతాలు

.. మధ్యపేజీలో

పండ్ల తోటల పెంపకానికి సాయం

# ఉద్యాన వనాలకు ప్రోత్సాహం

.. మధ్యపేజీలో

- ఇప్పటికే 1520 ఎకరాల్లో సాగు
- ఈ యేడాది 85 ఎకరాలకు పెంచేందుకు ప్రణాళికలు
- ఆసక్తి చూపే రైతులకు రాయితీలు

**యేటేటా పెరుగుతున్న** పెట్టుబడులతో ఆర్థిక ఇబ్బందులు పడుతున్న రైతులను ఉద్యానవన పంటల వైపు మళ్లించేందుకు ఉద్యానవనశాఖ కృషి చేస్తున్నది. ఇప్పటికే జిల్లాలో 1520 ఎకరాల్లో వివిధ పండ్ల తోటలు సాగవుతుండగా, ఈ ఏడాది మరో 80 ఎకరాలకు పైగా విస్తరించేందుకు ప్రణాళికలు రూపొందించింది. అరటి, బొప్పాయి, మామిడి, జామ, పనస, ఆయిల్ పామ్ వంటివి వేయనుండగా, ఆసక్తి ఉన్న ఎస్సీ, ఎస్టీ రైతులకు 90 శాతం, మిగతా రైతులకు 40 శాతానికి పైగా రాయితీలు ఇచ్చి ప్రోత్సహిస్తున్నది. **- కుమ్రం భీం ఆసిఫాబాద్, డిసెంబర్ 17 (నమస్తే తెలంగాణ)**

.. మధ్యపేజీలో



నిండు కుండలా దండేపల్లి మండలం పెద్దపేట చెరువు

# రైతన్నల కల్పతరువు.. పెద్దపేట చెరువు

## మిషన్ కాకతీయతో మారిన రూపురేఖలు

- యాసంగిలోనూ 400 ఎకరాలకు సాగు నీరు
- 300 మత్స్యకార కుటుంబాలకు ఉపాధి



నూతనంగా నిర్మించిన తూములు

**మంచిర్యాల జిల్లా** దండేపల్లి మండలంలోని పెద్దపేట చెరువు రైతుల పాలిట కల్పతరువుగా మారింది. చెరువు నీటితో వానకాలంతోపాటు యాసంగిలోనూ రైతన్నలు పంటలు సాగు చేస్తున్నారు. వరి, మక్కతోపాటు ఇతర ఆరుతడి పంటలు పండిస్తూ ఆర్థికంగా ప్రయోజనం పొందుతున్నారు. మండు వేసవిలో కూడా చెరువు కింద వ్యవసాయ బావుల్లో నిండా నీరు, ఎక్కడ చూసినా పచ్చని పంటలతో ఈ ప్రాంతం విరాజిల్లుతోంది. ఎండాకాలంలో కూడా బావులు నిండుగా నీటితో కళకళలాడుతాయి. **- దండేపల్లి, డిసెంబర్ 17**

**చెరువుతో లాభాలు..**

| | |
|---|---|
| విస్తీర్ణం | 180 ఎకరాలు |
| వానకాలంలో సాగయ్యే వరి | 600 ఎకరాలు |
| యాసంగిలో సాగు | 400 ఎకరాలు |
| మక్క | 100 ఎకరాలు |

యేటా మత్స్యకారులకు ఆదాయం **రూ. 10 లక్షలు**

ఉపాధి పొందుతున్న కుటుంబాలు **300**

# ఆటోలు బంద్

*దహెగాం, డిసెంబర్ 17 : కుమ్రం భీం ఆసిఫాబాద్ జిల్లా దహెగాం మండల కేంద్రంలో ఆదివారం ఆటోవాలాలు బంద్ నిర్వహించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహాలక్ష్మి పథకాన్ని ప్రవేశపెట్టి ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణాన్ని అమలు చేయడాన్ని నిరసిస్తూ ఆందోళన నిర్వహించారు. ఆటోలకు గిరాకీ తగ్గిందంటూ రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తాము ఉపాధి కోల్పోయి రోడ్డున పడే పరిస్థితి దాపురించిందన్నారు. ప్రభుత్వం వెంటనే సదరు పథకాన్ని రద్దు చేసి, తమకు న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ మండల శాఖ అధ్యక్షుడు లోనారి రాజేశ్వర్, నాయకులు పాల్గొన్నారు.*



దహెగాం మండల కేంద్రంలో రోడ్డుపై బైఠాయించిన ఆటో డ్రైవర్లు